క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మోత్కూరు : మోత్కూరు పట్టణంలో ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేసిన నూతన స్తంభాలకు విద్యుత్ తీగలు లాగుతున్నందున శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరా అంతరాయానికి వినియోగదారులు, పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

నేడు సర్వసభ్య సమావేశం

మోత్కూరు : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక కార్యాలయంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి వివిధ శాఖల అధికారులు, పంచాయతీ ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

15న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికలు

భువనగిరిటౌన్ : ఈ నెల 15న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఎన్నికల కన్వీనర్‌గా గొరంటి సుదర్శన్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పన్నూరి నాగభూషణం, మార్తా వెంకటేశం, రామ్మోహన్, గడ్డం సోముచందు, బాల్‌రెడ్డి, మంచికంటి భాస్కర్, అశోక్, సోమ నరసయ్య తదితరులు ఉన్నారు.

ఆరోగ్య పరిరక్షణపై అవగాహన

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.వై డివిజినల్ సెక్రటరి కొత్త మురళీకృష్ణ, ఆలేరు బ్రాంచ్ సెక్రటరి యాదగిరి, బ్రాంచ్ చైర్మన్ తిరుపతి పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

బీబీనగర్:మండలంలోని పల్లెగూడెం, రుద్రవెల్లి గ్రామాల్లో సెయింట్ పాయిస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో భాగంగా శుక్రవారం ఆనంద్ కంటి ఆసుపత్రి సహకారంతో గ్రామస్తులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా ప్రొఫెసర్ రామకృష్ణ, కంటి ఆస్పత్రి మేనేజర్ పూర్ణచందర్, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం కోఆర్డినేటర్ ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

యువరాజ్ యూత్ కార్యవర్గం ఎన్నిక


మహేందర్


మత్స్యగిరి

మోత్కూరు : పట్టణంలోని గడిబజార్ యువరాజ్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా జంగ నర్సయ్య, అధ్యక్షుడిగా కాశమనేని మహేందర్, ఉపాధ్యక్షుడిగా పంగ శ్రీను, ప్రధాన కార్యదర్శిగా సారగండ్ల మత్స్యగిరి, సహాయ కార్యదర్శిగా జటంగి శ్రీను, కోశాధికారిగా పిట్టల మల్లేష్, ప్రచార కార్యదర్శిగా చిలుకమర్రి రవికుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులుగా గుండు నర్సయ్య, పిట్టల యాదగిరి, బీసు సతీష్, మరాఠి వెంకన్న, సకినాల మహేష్, రవికుమార్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కోమటి మత్స్యగిరి వ్యవహరించారు.

రోడ్డు పనులు ప్రారంభించాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి నుంచి పెద్దగూడెం, జూలూరు వరకు నిర్మించనున్న రోడ్డు పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్య తీసుకోవాలని కోరుతూ పెద్దగూడెం గ్రామానికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, మల్లారెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, గట్టు రాంరెడ్డి, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాల్వ మరమ్మతులకు నిధులు కేటాయించాలి

వలిగొండ : బునాదిగాని కాల్వ మరమ్మతులకు నిధులు కేటాయించాలని కోరుతూ మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లేశం, రేఖల ప్రభాకర్, రేఖల బాల్ రాజు, అశోక్ రెడ్డి, సత్తిరెడ్డి, యాదిరెడ్డి, యాదయ్య, జంగయ్య, పరమేశ, మోహన్, గణేష్ రెడ్డి, బాలు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం


భువనగిరిటౌన్ : బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, నాయకులు


యాదగిరిగుట్ట: బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నాయకులు


మోత్కూరు : బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అధికారులు, నాయకులు


మోటకొండూర్: బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం)లో..

భువనగిరిటౌన్ : భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని భువనగిరిలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్, బందారపు భిక్షపతిగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, నాయకులు గుడ్ల వరలక్ష్మీ, గుండ్లపల్లి భరత్‌గౌడ్, దుంబాల వెంకట్‌రెడ్డి, బుగ్గ ఆంజనేయులు, హేలేందర్‌రెడ్డి, ఎరుకల హేమేందర్‌గౌడ్, బత్తిని ఆనంద్, బీమగాని రాములు, బిట్టు హరీష్, గుండు నర్సింహ పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వాలి

బాబూ జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ దండోరా జిల్లా అధ్యక్షులు కూరెళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా కార్యదర్శి గుర్రం మహేందర్, వల్లకొండ శ్రీకాంత్, కౌన్సలర్లు బూడిద సురేందర్, నరహరి, కృష్ణ, బిట్టు హరీష్, మిట్ట వెంకటయ్య, దళిత సంఘాల నాయకులు బూడిద జానీ, కొన్నే వెంకటేష్, బూడిద నాగరాజు, ప్రేమ్, ఆకారపు లక్ష్మి నారాయణ, బూడిద మధు, గోపి నాగరాజు, స్వామి పాల్గొన్నారు.

వలిగొండలో..

వలిగొండ : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ, దుబ్బ దానయ్య మాదిగ, పల్లెర్ల రామచందర్, యాదగిరి, జానకి రాములు సలగంజి భిక్షపతి, శమ్మయ్య, కందుల అంజయ్య, శ్రీనివాస్ ,రాపోల పవన్ ,లింగస్వామి ,భిక్షపతి సహదేవ్ ,మత్స్యగిరి,బాలరాజ్, దుబ్బ శ్రీకాంత్,రమేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ స్మారక భవనంలో, దళిత సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ సందీప్‌కుమార్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ఆయా సంఘాల ప్రతినిధులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ్మ, బోయ దేవేందర్, చిట్టంపల్లి శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, బోయ రాంచంద్రం, తాడూరి పరమేష్, మల్కాపురం నర్సింహ్మ, జెల్ల రమేష్, జక్కర్తి శేఖర్, నాగరాజు, నల్ల నర్సింహ్మ, మాదగోని శేఖర్, ఊదరి వెంకటేష్, బోయ లింగస్వామి, సాయిలు, నర్సింహ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం)లో..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, నల్ల బాలరాజు, కానుగంటి శ్రీశైలం, ఎలిమినేటి బుచ్చయ్య, రాచమల్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలో బాబుజగ్జీవన్ రామ్ యువజన సంఘం, బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో పోతగల్ల దానయ్య, గౌరవ అధ్యక్షుడు పెద్దల యాదయ్య, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, బాబు, నాగేశ్, చెరుకు నరేశ్, కుక్క దానయ్య, యువజన సంఘం అధ్యక్షుడు కొమ్ము సంతోష్, గ్యార సందీప్, నాగేశ్, శ్యామ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు భారత భూషణ్, డబ్బీకార్ హరీష్, ప్రేమ్‌లాల్, కుక్క బిక్షపతి, రాంచంద్రారెడ్డి,మూశం మధు, పోచాసపు శ్రీను పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శుక్రవారం కాంగ్రెస్, సీపీఐ, హోళియా దాసరి, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్ట్టోళ్ల శ్యామ్‌గౌడ్, ఎంపీటీసీ గోళి నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలకృష్ణగౌడ్, వెంకటేష్‌గౌడ్, దాసరి సంఘం రాష్ట్ర నాయకులు జాంగీర్, సీపీఐ నాయకులు దయాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరులో..

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్.. స్వేరో ఆధ్వర్యంలో ఎర్రబెల్లి నర్సయ్యలు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బహుజన ఉద్యోగులు బోళ్ల హన్మంతు, కూరెళ్ల యాకస్వామి, మేడి ఆంజనేయులు, బీసీ సంఘం నాయకులు బుర్ర శ్రీనివాస్, అవిలుమల్లు, దామరోజు సత్యనారాయణచారి, మందుల సురేష్, చిర్రబోయిన ఈకొమురయ్య, పల్లపు సమ్మయ్య, జిల్లా రెడ్‌క్రాస్ యాదాద్రి జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, దళిత నాయకులు బాలెంల మధు, మెంట నగేష్, పాల్గొన్నారు.

మోటకొండూర్‌లో..

మోటకొండూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, తహసీల్దార్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొట్ల శ్రీనివాస్, బైరపాక నాగరాజు, వంగపల్లి చిరంజీవి, బొట్ల రమేష్, కొల్లూరి అశోక్, బొట్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడురులో..

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాబుమహాజన్, అనిల్, ఆథోని,అరవింద్ శాంతికుమార్, సురేష్, అబ్బులు, కిరణ్, సతీష్, యాదగిరి వెంకటేష్ పాల్గొన్నారు.

గుండాలలో..

గుండాల : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొర్న నరేష్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.షర్ఫొద్దిన్, నాయకులు ఎ.రాంరెడ్డి, ఇమ్మడి దశరథ గుప్తా, ఈ.వెంకన్న, ఎండీ.ఖలీల్, ఎండీ.ఇర్ఫాన్, ఎ.యాదగిరి, ఎ.రాములు, రాజమల్లు, సాయి, నరేష్, మధు పాల్గొన్నారు.

బొమ్మలరామారంలో..

బొమ్మలరామారం : మండల కేంద్రంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలగాని వెంకటేష్ గౌడ్, మాంధాల రామస్వామి, మైలారం రామకృష్ణ, కట్టా శ్రీకాంత్ గౌడ్, మైలారం జంగయ్య, బొర్ర నర్సింహ, రవి, పాండు, ఆశయ్య, నర్సింహ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో..

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేషం, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ : ఎంపీడీఓ కార్యాలయంలో..


గుండాలలో..


బీబీనగర్‌లో..


రామన్నపేట : ఎంపీడీఓ కార్యాలయంలో..


భూదాన్‌పోచంపల్లి : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


అడ్డగూడూరు: జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


బొమ్మలరామారం : బాబూ జగ్జీవన్‌రామ్ నివాళులర్పిస్తున్న నాయకులు


వలిగొండ : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


యాదగిరిగుట్టలో..


భూదాన్‌పోచంపల్లి : బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో..


చౌటుప్పల్ : బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది

చౌటుప్పల్ : ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటమ్మ అన్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని భద్రాచలంలో జరిగే శ్రీసీతారామచంద్ర స్వామి కల్యాణ వేడుకల పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్యాణ తలంబ్రాలను ఇంటింటికీ సరఫరా చేసే కార్యక్రమానికి ఆర్టీసీ శ్రీకారం చుట్టిందన్నారు. కావాల్సిన వ్యక్తులు స్థానికంగా ఉన్న ఆర్టీసీ కార్యాలయాల్లో సంప్రదించాలని తెలిపారు. చౌటుప్పల్ పరిసరాల్లోని ప్రజానీకం రూ.151 చెల్లించి బుకింగ్ చేసుకోవాలన్నారు. కల్యాణ తలంబ్రాల బుకింగ్ కోసం శివశంకర్–9849401674, యాదయ్య–9154298692, కౌంటర్–8523866757 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

బస్సులు ఆపాలని ధర్నా


వినతిపత్రం ఇస్తున్న కొండగడప గ్రామస్తులు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామం వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. గ్రామ స్టేజీ వద్ద బస్సులను ఆపకపోవడంతో గ్రామస్తులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం తొర్రూరు డిపోకు వెళ్లి తమ గ్రామ స్టేజి వద్ద ఆ డిపోకు చెందిన బస్సులన్నింటినీ ఆపాలని కోరుతూ డిపో మేనేజర్ పద్మావతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కొక్కుల శ్రీధర్‌రెడ్డి, ఎల్.యాదయ్య, రాజు, సత్తయ్య, నోముల రమేష్, సీహెచ్.నర్సింహ చారి, రాజు, కనకమ్మ, వెంకటయ్య, చిట్టిబాబు, భిక్షం, గణేష్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి


మహిళలతో మాట్లాడుతున్న శ్యాంసుందర్

తుర్కపల్లి: గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లెపహాడ్, పెద్దతండా, కర్షలగడ్డ తండాల్లో ఆయన పర్యటించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి తదితరులు పాల్గొన్నారు.

'జన జాతర'ను జయప్రదం చేయాలి

భువనగిరి రూరల్ : తుక్కుగూడలో శనివారం నిర్వహించనున్న జన జాతర సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

గుండాల : జన జాతర సభను జయప్రదం చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన మెనిఫెస్టోను విడుదల చేయనున్నట్లు తెలిపారు.

మునుగోడు: తుక్కుగూడలో శనివారం నిర్వహించే జన జాతర భారీ సభను విజయవంతం చేయాలని డీసీసీబీ డైరెక్టర్, మునుగోడు పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శుక్రవారం మునుగోడులో ఏర్పాటుచేసి విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట భీమనపల్లి సైదులు, జితేందర్‌రెడ్డి, వెంకన్నయాదవ్, లింగయ్యయాదవ్, నారాయణ, సైదులు, వెంకన్న పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తిరుమలనాథ స్వామి రథోత్సవం


రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల తిరుమలనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారసింహ చార్యులు స్వామి ఆధ్వర్యంలో నిత్య పూజలతో పాటు ఆలయంలో హోమం నిర్వహించారు. రాత్రి స్వామి వారి దివ్య విమాన రథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. తిరుమలనాథుడికి శ్రీ పుష్పయాగం, ద్వాదశారాధన, దేవతోద్వాసనం, మహాపూర్ణాహుతి, ధ్వజావరోహణం, కుంభప్రోక్షణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, మచ్చ శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్ ఆలయ కమిటి చైర్మెన్ రాగుల బల్‌రామ్, ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మినరసింహ చార్యులు,గౌడుగు చంద్రమౌళి, రంగా రామాగౌడ్, రామచంద్రయ్యగుప్త, మహేష్, రమేష్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసరావు, జమాలోద్దిన్, తిప్పారం భాను ప్రకాష్, సాయి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

నిరుపేద ముస్లింలకు రంజాన్ కానుక అందజేత


రంజాన్ కానుక అందజేస్తున్న శ్రీనివాస్

భువనగిరి రూరల్ : మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌కె యాకూబ్, ఎస్‌కె జహంగీర్, ఎస్‌కె అహ్మద్, ఎస్‌కె కరీమ్, షరీఫ్, రహమాన్, రశీద్, బిఆర్ఎస్ నాయకులు ఓరుగంటి రమేష్ గౌడ్, రాంపల్లి అరుణ్ కుమార్, పండుగ కిరణ్, నగేష్, బొమ్మారపు బాల్‌రాజు, ర్యాకల నర్సింహ, ఉడుత రాజు, బిట్కూరి లక్ష్మణ్, బిట్కూరి బాల్‌రాజ్, బాలయ్య, ఓరుగంటి విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్‌దే

చౌటుప్పల్ : చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్‌దేనని డీసీసీబీ మాజీ డైరెక్టర్, నేలపట్ల చేనేత సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఓట్లు, సీట్ల కోసం తప్పిస్తే బీఆర్ఎస్ పార్టీకి చేనేత రంగ సమస్యలపై చిత్తశుద్ధి లేదన్నారు. ఆయన వెంట ఆల్ ఇండియా హైండ్లూమ్ హౌజ్ డైరెక్టర్ భారత వాసుదేవ్, అప్పం రామేశ్వరం, తదితరులు ఉన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం


ధ్వజారోహణ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

రామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అర్చకులు పండిళ్ల విద్యాసాగరశర్మ, సుమంత్‌శర్మల ఆధ్వర్యంలో గణపతి, నవగ్రహ, మండపారాధన కలశపూజలను నిర్వహించారు. ధ్వజారోహణం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలి


మాట్లాడుతున్న బి.వెంకట్

భువనగిరిటౌన్ : దేశ సమైక్యత, సమగ్రతను దెబ్బతీస్తున్న బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని, సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వెంకట్ పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరిలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సీపీఎం భువనగిరి నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుదని దుయ్యబట్టారు. పదేళ్ల పాలనలో దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆయా పార్టీ అభ్యర్థులు ఏనాడూ ప్రజల పక్షాన పోరాటాలు చేయలేదని, వారి ఆస్తులను కాపాడుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జిల్లాలో నెలకొన్న సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటాలు చేశామని, పరిశ్రమల కాలుష్యం, మూసీ జల కాలుష్యం నివారించాలని పాదయాత్రలు ఆందోళనలు చేపట్టామని పేర్కొన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్, పగిళ్ల ఆశయ, కొండమడుగు నర్సింహ, నారి అయిలయ్య, జగదీష్, అనురాధ, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశలత, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ పాల్గొన్నారు.

ఘనంగా కల్యాణోత్సవం

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరిలో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆకుల నర్సింహ రావు ఆధ్వర్యంలో భానురు సత్తమ్మ, సత్తయ్య ల జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మాలవెంకటస్వామి, పీసీసీ డెలికేట్ సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్, శ్రీకృష్ణా యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్లు ఏనబోయిన ఆంజనేయులు, చింతల కిష్టయ్య , బాల్ నర్సింహ యాదవ్, పాండు, కృష్ణా యాదవ్, వల్లాల కొమురయ్య, తొట్ల వెంకట్, మాజీ ఎంపీటీసీ పాల్యా హనుమంత్ నాయక్, దాసరి శ్రీనివాస్, పచ్చాల జగన్, మొలుగు లక్ష్మయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.